నేడు ఎడ్యుకేషన్ సెమినార్

ఖమ్మం అర్బన్, మార్చి 8 : ఖమ్మం నగరంలోని శ్రీచైతన్య గ్లోబల్‌విస్తా క్యాంపస్‌లో ఈ నెల 9వ తేదీ ఆదివారం 'ఫీచరిస్టిక్ గ్లోబల్ ఎడ్యుకేషన్– బియాండ్ బౌండరీస్' అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నట్లు తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. ప్రధాన వక్తగా సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీ నారాయణ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను ప్రపంచస్థాయి విజేతలుగా నిలుపడంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఆవశ్యకతపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. కార్యక్రమానికి విద్యావేత్తలు, ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.

27న జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు

ఖమ్మం లీగల్, మార్చి 8 : ఖమ్మం బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ నెల 15న తుది ఓటర్ల జాబాతా ప్రకటన, అభ్యర్థుల నామినేషన్ దాఖలు మార్చి 17 నుంచి 20 వరకు, నామినేషన్ల పరిశీలన అనంతరం అభ్యర్థుల ప్రకటన మార్చి 21వ తేదీన, 22వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, ఎన్నికలు 27వ తేదీన ఫలితాలు కూడా అదేరోజు ఉంటాయన్నారు. ఫలితాల అనంతరం ఏప్రిల్ 1న నూతన కార్యవర్గం ఏర్పాటు చేయాలని బార్ కౌన్సిల్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

ట్రాక్టర్ బోల్తా ఐదుగురికి గాయాలు

మధిర (చింతకాని) మార్చి 8: ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి ఐదుగురికి గాయాలైన ఘటన చింతకాని మండలం జగన్నాధపురం వద్ద శనివారం చోటుచేసుకున్నది. చింతకాని నుంచి తిమ్మినేనిపాలెం వెళ్తున్న ట్రాక్టర్‌లో జగన్నాధపురం గ్రామానికి చెందిన కూలీలు సరస్వతి తిరుపతమ్మ వెంకట్ నర్సమ్మ బోసు ఎక్కారు. కొంత దూరం వెళ్లాక మూలమలుపు వద్ద ట్రాక్టర్ బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ నలుగురు కూలీలతో పాటు ట్రాక్టర్ డ్రైవర్ వెంకటేశ్వర్లకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎస్సై 108లో ఆసుపత్రికి తరలించారు.

పెళ్లి డబ్బులతో అదృశ్యమైన యువతి

మధిర (చింతకాని) మార్చి 8: పెళ్లికి దాచిన డబ్బులతో ఓ యువతి అదృశ్యమైన ఘటనపై చింతకాని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు ఎస్సై షేక్ నాగుల మీరా శనివారం తెలిపారు. మండలంలోని ఓ గ్రామంలో కూతురు వివాహం కోసం తండ్రి రూ.2.40 లక్షలు ఇంట్లో ఉంచాడు. గత నెల 24న కోదాడకు చెందిన ఓ యువకుడితో తన కూతురికి నిశ్చితార్థం అయింది. పెండ్లి కోసం దాచిపెట్టి డబ్బులతో తన కూతురు పారిపోయినట్లు తండ్రి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లొంగిపోయిన లింగ నిర్ధారణ కేసు ప్రధాన నిందితుడు

మధిర (చింతకాని) మార్చి 8: లింగ నిర్ధారణ కేసులో ప్రధాన నిందితుడు పోలీస్ స్టేషన్‌లో శనివారం లొంగిపోయినట్లు చింతకాని ఎస్సై షేక్ నాగుల్‌మీరా తెలిపారు. గత నెల 27వ తేదీన మండలంలోని కొదుమూరు గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఓ ఇంట్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ మనోజ్‌తో పాటు ఖమ్మం నగరానికి చెందిన స్కానింగ్ అసిస్టెంట్ కాత్యయనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి పోలీసులు విచారించారు. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన నిందితుడు ఖమ్మం నగరంలోని పాండురంగాపురం చెందిన సల్లోజు వెంకటేశ్ అలియాస్ చారిగా పోలీసు తెలుసుకున్నారు. అప్పటినుంచి చారి పరారీలో ఉన్నాడు. పది రోజుల అనంతరం శనివారం ఉదయం చారి లొంగిపోయాడు. అతనితోపాటు గతంలో పట్టుబడిన మనోజ్, కాత్యయనిని పోలీసులు విచారించి వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రధాన నిందితుడైన సల్లోజు వెంకటేష్‌కు నోటీసులు ఇచ్చి పంపించామని ఎస్సై తెలిపారు.

వాహనాలు విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు

పెనుబల్లి, మార్చి 8: ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా జీఎస్‌టీ రూపంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, కమీషన్‌లకు కక్కుర్తి పడి భద్రాచలం నుంచి దొంగదారిలో ఆరు ద్విచక్ర వాహనాలను తీసుకొచ్చి మండలంలోని వీఎం.బంజర షోరూంలో వాహనాలు విక్రయిస్తున్న యజమాని చైతన్యరెడ్డి, అందుకు సహకరించిన భద్రాచలానికి చెందిన డీలర్, మరికొందరిపై వీఎం.బంజర పోలీస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ప్రాథమిక విచారణ జరిపి వాహనాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తర లించారు. ఇందుకు కారకులైన ఆరుగురిపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం రూరల్, మార్చి 8: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆయా ఏరియాలకు ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ ఏదులాపురం ఏఈ జే ప్రభాకర్‌రావు శనివారం తెలిపారు. పెద్దతండా పరిధిలోని 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధి జలగంనగర్ ఫీడర్‌లో మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు సాయిప్రభాత్‌నగర్, నాయుడుపేట, లుంబినివనం, అభయటౌన్‌షిప్, కేబీఆర్‌నగర్ కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

డయాబెటిక్ నిర్ధారణ పరీక్షలు

వైరాటౌన్, మార్చి 8: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ జిఎస్‌టి కోఆర్డినేటర్ లయన్ కోడె సతీష్ ఆర్థిక సహాయంతో వైరాలో డయాబెటిక్ శిబిరం నిర్వహించారు. శిబిరంలో పలువురికి డయాబెటిక్ పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ, తూములూరి మురళీధర్‌రెడ్డి, వుండ్రు శ్యామ్‌బాబు, లగడపాటిప్రభాకర్‌రావు, వుండ్రు వరలక్ష్మి, చిలుకులూరి రామకృష్ణ, గంగవరపు కిన్, పుల్లారావు, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

మిర్చి రైతులకు వడ్డీలేని రుణాల పంపిణీ

ఖమ్మం రూరల్, మార్చి 8: మిర్చి రైతులకు రైతు బంధు పథకం కింద రైతులకు మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాదబాబు శనివారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. మిర్చి రైతులు తక్కువ ధరకు పంటను అమ్ముకోకుండా ఉండేందుకు గాను 180 రోజుల వరకు ఎలాంటి వడ్డీ లేని రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా రైతులను, మహిళా డైరెక్టర్లనరు సత్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు ముత్యం కృష్ణారావు, వంగూరి రవి, ప్రసాద్, కన్నేటి జ్యోతి, భద్రాకళి, ప్రతాప్, బాబు, మార్కెట్ కమిటీ సెక్రటరీ పీ వీరాంజనేయులు పాల్గొన్నారు.

పెనుబల్లి: కల్లూరులో మహిళా దినోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి, సత్తుపల్లి టౌన్: మహిళా దినోత్సవ వేడుకల్లో విద్యార్థినులు, అధ్యాపకురాళ్లు, మధిర: మాట్లాడుతున్న ఎస్సై లక్ష్మీ భార్గవి

ఎర్రుపాలెం: నిర్మలకుమారిని సన్మానిస్తున్న గ్రామస్తులు

మహిళ లేకుంటే మనుగడే లేదు

మహిళ లేకుంటే మనిషికి మనుగడే లేదని వక్తలు అభిప్రాయపడ్డారు. కేవలం ఆమె వల్లనే, ఆమె సహకారం వల్లనే మానవ జీవితం పరిపూర్ణమవుతోందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ, కార్యాలయాల్లోనూ శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తల్లిగా, చెల్లిగా, ఇల్లాలిగానేగాక ఇంకా అనేక పాత్రలతో ఆమె అందించే సేవలు ఎంతో కీలకమైనవని అన్నారు. ఎన్నటికీ రుణం తీర్చుకోలేనంత గొప్ప వని అన్నారు. అంతటి విలువైన ఆమెను ఏ ఒక్క రోజే గాక ఏడాదికి 365 రోజులూ గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మన నారీమణులు కేవలం అబలలుగానేగాక అనేక రంగాల్లో అద్భుత ప్రతిభలతో దేశ కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేస్తున్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో రాణించిన మహిళలను వక్తలు సన్మానించారు.

- నమస్తే నెట్‌వర్క్

సత్తుపల్లి టౌన్: కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకుంటున్న పోలీసు బెటాలియన్ సిబ్బంది

వేంసూరు: మాట్లాడుతున్న సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్‌కే.రంజాన్‌బీ, కారేపల్లి: సింగరేణి పంచాయతీలో.., కొణిజర్ల: గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో.., వైరాటౌన్: గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో..

కూసుమంచి: పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ, ఆశ, ఏఎన్ఎంలకు సన్మానం, తిరుమలాయపాలెం: సుబ్లేడులో ప్రదర్శన, మధిర: మహిళలకు సన్మానం, వైరాటౌన్: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

మల్లమ్మకు పువ్వాడ నివాళి

మల్లమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం రూరల్, మార్చి 8: సీపీఐ నాయకుడు లింగా వెంకటనారాయణ తల్లి లింగా మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ శనివారం మండలంలోని పల్లిగూడెంలో ఉన్న వెంకటనారాయణ స్వగృహానికి వెళ్లి మల్లమ్మ చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

రాజీమార్గమే రాజమార్గం

మధిర, మార్చి 8: రాజీమార్గమే రాజమార్గమని మధిర సివిల్ మెజిస్ట్రేట్ రాళ్లబండి శాంతిలత అన్నారు. శనివారం మధిర కోర్టులో నిర్వహించి జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఆమె మాట్లాడారు. ప్రజలు శాంతి సామరస్యాలతో జీవనం సాగించాలని, క్షణికావేశంలో చేసిన నేరాలను సామరస్యంగా మాట్లాడుకుని, రాజీపడవచ్చన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, స్త్రీ తనకిచ్చిన స్వేచ్ఛను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మధిర బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది మహిళా న్యాయమూర్తిని సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సి బ్బం ది, కోర్టు కానిస్టేబుల్స్, పారా లీగల్ వలంటీర్స్ పాల్గొన్నారు.

రాజీ ద్వారా సమయం, డబ్బు ఆదా

సత్తుపల్లిటౌన్, మార్చి 8: లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతాయని న్యాయ చైతన్య సదస్సు మండల కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం సత్తుపల్లిలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించి కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జీ ఎస్‌కే.మీర్‌ఖాసింసాహెబ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ ఎస్‌కే.అయేషాసరీన్, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి జే.గోపాలరావు, సీఐ కిరణ్, బ్యాంకు మేనేజర్లు ఎస్‌కే.అఫ్రోజ్, శ్రీలక్ష్మి, న్యాయవాదులు పాల్గొన్నారు.

సత్తుపల్లి టౌన్: మాట్లాడుతున్న శ్రీనివాస్

కేంద్ర రైల్వే మంత్రికి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డి చేత అందజేత

ఖమ్మం, మార్చి 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లాకు సంబంధించి పలు అంశాలను ప్రస్తావిస్తూ లేఖ రాశారు. ఆ లేఖను తన సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేత కేంద్ర మంత్రికి అందజేశారు. ఇటీవల రాసిన లేఖకు స్పందించి పాండురంగాపురం–మల్కాన్‌గిరి రైల్వే లైన్ మంజూరు చేసినందుకు కేంద్ర మంత్రికి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. ఈ రైల్వే మార్గాన్ని సారపాక(భద్రాచలం) వరకు త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. అలాగే సత్తుపల్లి–కొవ్వూరు, పెనుబల్లి–కొండపల్లి వరకు కొత్త రైల్వే లైన్లు మంజూరు చేయాలని లేఖలో కోరారు. ఈ రైల్వే లైన్లతో రెండు తెలుగు రాష్ట్రాలకు మరింత రావాణా సదుపాయం అందుబాటులోకి వస్తుందని, వాణిజ్య విస్తరణకు ఎంతగానో తోడ్పడుతుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించాలి

వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య

వైరాటౌన్, మార్చి 8: ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య అన్నారు. శనివారం వైరా ఠాగూర్ కాలేజీలో జరిగిన ఖమ్మం జిల్లా మహిళా రైతు సదస్సులో డాక్టర్ చైతన్య మాట్లాడారు. వ్యవసాయ రంగంలో అనేక మార్పులు జరుగుతున్నాయని, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించకపోతే దిగుబడులు గణనీయంగా తగ్గే అవకాశం ఉందనిన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలు సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు రైతులను సాగుకు దూరం చేస్తున్నాయని అన్నారు. బొంతు రాంబాబు, మాదినేని రమేష్, శీలం పకీరమ్మ, గూడూరు ఉమ, నర్వనేని పద్మావతి, చింతనిప్పు సులోచన, గాలి అరుణ, దొడ్డపనేని జ్యోతి, కిలారు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించాలి

బోనకల్లు, మార్చి 8: ముస్లిం జనాభా ఆధారంగా అన్ని పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించాలని ముస్లిం ఐక్య సంఘం మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్‌పాషా పేర్కొన్నారు. శనివారం మండలంలోని ముష్టికుంట్ల మసీదులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ కులగణన ఆధారంగా ముస్లిం జనసంఖ్య అనేక ప్రాంతాల్లో చాలా ప్రాధాన్యంగా ఉందన్నారు. మండలంలోని ముస్లిం శ్మశానవాటికల అభివృద్ధికి, మండల కేంద్రంలో ఉర్దూఘర్ నిర్మాణానికి, మసీదుల్లో మౌలిక సౌకర్యాలను నిధులు మంజూరు చేయాలని కోరారు. ముస్లిం ఐక్యసంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు షేక్ ముజాహిద్, మండల ఇన్‌చార్జి, ఉపాధ్యక్షుడు హుస్సేన్, సెంట్రల్ కమిటీ సొజన్యంతో ముష్టికుంట్ల గ్రామంలో రెండు నిరుపేద కుటుంబాలకు రూ.10 వేలు అందజేశారు. సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదరిశ చాంద్‌సాహెబ్, సెంట్రల్ కమిటీ సభ్యులు షేక్ జానీమియా, ఉపాధ్యక్షుడు షాజహాన్, కార్యదర్శి రఫీ, కమిటీ సభ్యులు రంజాన్, డాక్టర్ హుస్సేన్, షరీఫ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న ముస్లింలు

'విద్యాక్షేత్ర'లో వార్షికోత్సవ వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈవో, గణేశం

ఖమ్మం అర్బన్, మార్చి 8 : నగరంలోని విద్యాక్షేత్ర పాఠశాలలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పల్లె సృజన వ్యవస్థాపకులు బ్రిగ్రేడియర్ గణేశం, డీఈవో సోమశేఖర శర్మ, విద్యావేత్త గీతావటర్స్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డైరెక్టర్ భారతి చెరుకూరి, డైరెక్టర్ నాగ భూషణం, కరస్పాండెంట్ సౌభాగ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ

మృతురాలి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీఎమ్మెల్యే సండ్ర, నాయకులు

పెనుబల్లి, మార్చి 8: కల్లూరు మండలంలోని ఎర్రబోయినపల్లి గ్రామంలో శనివారం పలు కుటుంబాలను మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. గ్రామానికి చెందిన కోట శ్రీనివాసరావు మాతృమూర్తి, జెట్టి శంకర్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. సండ్ర వెంట మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ రఘు, బీఆర్ఎస్ నాయకులు పోట్రు కిరణ్, కొమ్మినేని నర్సింహారావు, సింగిశాల ప్రసాద్, పసునూరి శ్రీనివాసరావు, పోట్రు రామకృష్ణ, కాకర్ల రామకృష్ణ, కొంగల నేహం, నల్లగట్ల ప్రకాశం ఉన్నారు.

రెండు ఆటోలు ఢీ.. ఏడుగురికి గాయాలు

కొణిజర్ల, మార్చి 8: ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో ఏడుగురు గాయాలపాలయ్యారు. ఈ ఘటన మండలంలోని తనిక్కెళ్లలో శనివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీ వెంకటాయపాలేనికి చెందిన పలువురు మధిరలో జరిగే ఓ దశదిన కర్మకు బయల్దేరారు. ఇదే క్రమంలో ఖమ్మం నుంచి తనిక్కెళ్ల వైపు వచ్చిన మరో ఆటో గ్రేస్ కళాశాల వద్ద ప్రయాణికురాలిని దింపి వెను తిరుగుతుండగా మధిర వెళ్తున్న ఆటోను ఢీకొని మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురితో పాటు, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇరువురు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను రెండు 108 వాహనాల ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

11న కేవీపీఎస్ జిల్లా వర్క్‌షాప్

వైరాటౌన్, మార్చి 8: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఖమ్మం జిల్లా వర్క్‌షాప్‌ను మార్చి 11న ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ తెలిపారు. శనివారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో కుల వివక్ష దాడులు కొనసాగడం అత్యంత విచారకరమని, కుల వివక్ష నిర్మూలన కోసం మహనీయుల స్ఫూర్తితో సామాజిక పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మాగంటి తిరుమలరావు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి రాయల

తిరుమలాయపాలెం, మార్చి 8: పేద ప్రజల పెన్నిధి, ఆదర్శ నాయకుడు రాయల నాగేశ్వరావు అని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మాజీ సర్పంచ్, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకుడు స్వర్గీయ రాయల నాగేశ్వరావు వర్ధంతి సభ శనివారం మండలంలోని పిండిప్రోలులో జరిగింది. తొలుత రాయల నాగేశ్వరావు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ పిండిప్రోలులో 35 ఏళ్లపాటు సర్పంచ్, ఎంపీటీసీగా సేవలందించారని, గ్రామాభివృద్ధికి కృషిచేశారని పేర్కొన్నారు. రాయల ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పులుగుజ్జు వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన సభలో మాస్‌లైన్ జాతీయ నాయకురాలు రాయల రమ, నాయకులు గుర్రం అచ్చయ్య, పుసులూరి నరేందర్, కమ్మకొమటి నాగేశ్వరావు, బందెల వెంకయ్య, తిమ్మిడి హనుమంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు రాయల నాగేశ్వరావు, రేపాకుల శివలింగం పాల్గొన్నారు.

జవహర్‌లాల్ మృతికి నివాళి

వైరాటౌన్, మార్చి 8: రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి బానోతు మదన్‌లాల్ సోదరుడు బానోతు జవహర్‌లాల్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు జవహర్‌లాల్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, వైరా టౌన్ నాయకులు ఏదునూరి శ్రీను, ఆదూరి ప్రేమ్ ఉన్నారు.

మసీదు నిర్మాణానికి శంకుస్థాపన

సత్తుపల్లిటౌన్, మార్చి 8: మండలంలోని కొత్తకొమ్మేపల్లి ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌కాలనీలో సింగరేణి సొజన్యంతో మసీదు, ప్రార్థన మందిరానికి శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, మట్టా దయానంద్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి అధికారులు, కాల నీవాసులు పాల్గొన్నారు.

వేసవిలో పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

బోనకల్లు మార్చి 8: వేసవిలో పాడి పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ అన్వేష్ అన్నారు. శనివారం మండలంలోని చిరునోముల గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భకోశ వ్యాధులు, చూడి పరీక్షలు, ఎదకురాని పడ్డలు, వివిధ రకాల వ్యాధులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. రైతులకు గ్రామంలో నిర్వహించిన పాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. శిబిరంలో సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, పశు వైద్య సహాయకులు, లైవ్‌స్టాక్ అసిస్టెంట్స్ నాగేంద్ర కుమార్, రవికృష్ణ, పశుమిత్ర కృష్ణవేణి, గోపాల మిత్ర ప్రవీణ్, పశుపోషకులు పాల్గొన్నారు.

మధిరలో మాదిగ మహాడప్పు ప్రదర్శన

మధిర, మార్చి 8: ఎస్సీ వర్గీకరణ జరగక ముందే ఉద్యోగ నోటిఫికేషన్, ఉద్యోగాల నియామకం ప్రభుత్వం చేపట్టడాన్ని నిరసిస్తూ శనివారం మధిరలో మాదిగల మహాడప్పు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి మాదిగ, నాయకులు కూరపాటి ప్రభాకర్, ఎంఎస్సీ నాయకులు కనకపుడి శ్రీను, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్, నాయకులు చిలక నాగరాజు, కోట హనుమంతరావు, మంద పిచ్చయ్య, వేల్పుల పవన్‌కళ్యాణ్, కొండూరు రాజేష్, రాయవరపు దేవదాస్, పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షత్రియుంటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఈదుపల్లి శ్రీదేవి** W/o. శ్రీను, **వయస్సు:** 39సం।।లు,**వృత్తి:** గృహిణి,నివాసం:హనుమాన్‌నగర్,సత్తుపల్లి గ్రామం మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయింపకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్రయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార మరియు జిల్లా పరిషత్, ఖమ్మం - సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి యిల